వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 07 మే 2023

## సౌమ్యనాధుని సన్నిధిలో కడప, కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి



**నందలూరు, మే 6 ప్రభాతవార్త**

జిల్లాలో చారిత్రాత్మక సుప్రసిద్ధ దేవాలయమైన నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయాన్ని శనివారం కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఆంజనేయ శ్రీనివాసమూర్తి, కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికలు సందర్శించడం జరిగిందని వారి రాక సందర్భంగా నందలూరు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.లత ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత గురించి, స్వామివారి చరిత్ర గురించి తెలియజేసి ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.నరసింహులు, లాయర్లు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం

**కేవి.పల్లె, మే 6 ప్రభాతవార్త:**

గడపగడపకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ మిరియాల వాండ్లపల్లె, రెడ్డిమల్లువారిపల్లె చిచ్చిలవారిపల్లెలో గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షే మ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అంద కపోతే సంబంధిత అధికారులకు తెలిపి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని వలంటీర్లకు తెలిపారు.

అనంతరం ప్రజలను మళ్లీ వైకాపాను ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్య క్రమంలో పీలేరు జడ్పీటీసీ సభ్యురాలు గజ్జలశ్రుతి, ఎంపీపీ ఈశ్వరమ్మ, మండల వైకాపా కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, వైకాపా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, హరిబాబు, సుబ్బారెడ్డి, రవీంద్రరెడ్డి, రమేష్, జయరామచంద్రయ్య, సుబ్రమణ్యం, రవీం ద్రరెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు పట్టణాన్ని ప్రధాన నగరంగా తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖా మంత్రి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్





**ప్రొద్దుటూరు, మే 6 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ప్రధాన నగరంగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. శనివారం ప్రొద్దుటూరు మున్సిపాల్టి పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కడప ఎంపి అవినాష్ రెడ్డి, జెడ్పి ఛైర్మెన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రఘురాంరెడ్డిలతో కలసి ప్రారంభించారు. ప్రొద్దుటూరు టూ టౌన్ బైపాస్ రోడ్డులోని థర్డ్ కాలనీలో రూ. 76.10 లక్షలతో నిర్మించిన పార్కును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పట్టణంలోని శివాలయం ఎదురుగా రూ.53 కోట్లతో నిర్మిస్తున్న నూతన కూరగాయల మార్కెట్ పనులను పరిశీలించారు. శ్రీరాముల పేటలో కోటి రూపాయలతో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను రామేశ్వరం వద్ద రూ.120 కోట్లతో నిర్మిస్తున్న అమృత్ పథకం కింద నిర్మించిన నీటి శుద్ధి కేంద్రం పనులను పరిశీలించారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద రూ.3.50 కోట్లతో చేపట్టిన గాంధీ పార్కు అభివృద్ధి పనులను మ ంత్రి పరిశీలించారు. మున్సిపల్ అధికారులు నాయకులు నిర్మాణ పనుల పురోగతిని మంత్రికి వివరించారు. అలాగే రూ.3.25 కోట్లతో చేపట్టనున్న గవిని సర్కిల్ నుండి ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు వరకు ఇరువైపులా రోడ్డు విస్తరణ, రోడ్డుకు ఇరువైపులా కాల్వల నిర్మాణం సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను వారు ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ పార్కు వద్ద మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. ఆధునాతన వసతులతో రాయలసీమలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా రూపుదిద్దుకుంటున్న ప్రొద్దుటూరు సమీకృత మున్సిపల్ కూరగాయల మార్కెట్ రాయలసీమకే తలమానికం కానున్నదన్నారు. అనంతరం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు వారినే ప్రధాన లబ్ధిదారులుగా గుర్తించి మహిళా సాధికారితకు పాటుపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ జైస్తాది శారద, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ వెంకట రమణ, అడా ఛైర్మన్ గురుమోహన్, వైఎస్సార్పి రాష్ట్ర కార్యదర్శి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లెంట్ అథార్టీ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, జిల్లా ప్రచార కమిటి కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, నాగరాజు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి



**రాయచోటి, మే 6ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లాలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఈసారి కూడా బాలురపై బాలికలదే పైచేయి సాధించారు. జిల్లా వ్యాప్తంగా 22219 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా వ్యాప్తంగా 16009 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురులు 7624 మంది, బాలికలు 8385 మంది ఉత్తీర్ణులయ్యారు. 68.33 శాతం బాలురులు, 75.81 బాలికలు, ఉత్తీర్ణత శాతంతో పాసయ్యారు. రాయచోటి మండలంలోని 19 ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు 1178 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 771 మంది ఉత్తీర్ణులయ్యారు. 65 శాతం ఉత్తీర్ణత సాధించారు. గొర్ల ముదివేడు జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ఎం. లాస్య 584 మార్కులు, రాయచోటి కెజిబివి పాఠశాల నుంచి పి. లావణ్యం 583 మార్కులు, ఎపి మోడల్ స్కూల్ రాయచోటికి చెందిన కె. నరసింహులు 567 మార్కులు, రాయచోటి ఉర్దూ పాఠశాలలలో షేక్ అల్ఫియా 567 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో పార్వతీపురం జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా చివరి స్థానంలో నంద్యాల జిల్లా ఉంది. జూన్ నుంచి 10వ తేదీ వరకు సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలిపింది.

## సంక్షేమ పథకాలుతోనే పేదల అభ్యున్నతి

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి




**రాయచోటి టౌన్, మే 6ప్రభాతవార్త:**

సంక్షేమ పథకాలుతోనే పేదల అభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి మున్సిపాలిటి 24వ సచివాలయం, 33వ వార్డులోని ఇందిరమ్మ కాలనీ, మున్సిపల్ వర్కర్స్ కాలనీలలో ఉదయం 6 గంటలకే ప్రారంభించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందడం లేదని దృష్టికి తీసుకొచ్చిన వారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు. వీధులలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ఆయన ప్రసత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్‌పాలన సాగుతోందన్నారు. సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందన్నారు. ఎన్నికలలోనూ, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో దేశంలోనే ఆదర్శంగా సిఎం జగన్ నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాషా, వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్, స్థానిక కౌన్సిలర్ జ్యోష్ణ, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, గువ్వల జగదీష్, జావీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో బాలికలదే పైచేయి

### - రాష్ట్ర వ్యాప్తంగా 72.26శాతం ఉత్తీర్ణత - 79.43శాతంతో కడప జిల్లా 4వ స్థానం

**కడప ఎడ్యుకేషన్, మే 6, ప్రభాతవార్త:**

పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల అయ్యాయి. శనివారం ఉదయం 11 గంటలకు విజయవాడలో పదో తరగతి పరీక్ష ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. పదో తరగతి ఫలితాల్లో 72.26% ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు తమ హవా కొనసాగించారు. పదో తరగతి ఫలితాల్లో బాలురు ఉత్తీర్ణత 69.27% కాగా, బాలికల ఉత్తీర్ణత 75.38% నమోదైంది. రాష్ట్రంలోని 933 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నెలకొనగా 38 పాఠశాలల్లో 0% ఫలితాలు వచ్చాయి. ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా 87.47% ఉత్తీర్ణతతో మొదటి స్థానం సాధించగా 60.39% ఉత్తీర్ణతతో నంద్యాల జిల్లా ఆఖరి స్థానంలో ఉంది. ఏపీ రెసిడెన్సియల్ స్కూళ్లలో అత్యధికంగా 95.25% ఉత్తీర్ణత నమోదైంది. కడప జిల్లా వ్యాప్తంగా 27097 మంది ఉత్తీర్ణత సాధించారు. 79.43% ఉత్తీర్ణత నమోదైంది. వీరిలో బాలురు 14060 మంది పరీక్షలు రాగా 10892 మంది ఉత్తీర్ణత సాధించారు. 13037 మంది బాలికలు పరీక్షలు రాగా 10632 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 79.43% వైఎస్ఆర్ జిల్లాలో 4వ స్థానంలో నిలిచింది. జూన్ 2నుంచి 10 వరకు పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. కేవలం 18 రోజుల్లోనే ఫలితాలు రాష్ట్రంలో విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6,05,052 మంది పరీక్షలకు హాజరు కాగా అందులో బాలురు 3,09,245, బాలికలు 2,95,807 మంది హాజరైన వారిలో ఉన్నారు.

## వాయువుతో పెరిగిన ఆయువు

- ముగ్గురాయి బినామీ జీవోలతో ఎక్స్‌పోర్టర్‌కు కెమికల్ ఏ గ్రేడ్ సరఫరా
- కోట్లాది రూపాయలు లాభాలు
- ఎక్స్‌పోర్టర్లకు ఏమాత్రం తగ్గని ఓ చిరు వ్యాపారి



**ఓబులవారిపల్లె, మే 6, ప్రభాతవార్త:**

మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఓ చిన్న పల్వరైజింగ్ మిల్లు వ్యాపారి లక్షలతో వ్యాపారం మొదలుపెట్టి వివిధ మిల్లర్ల వద్ద బినామీ జీవోల ద్వారా అధికంగా ముగ్గురాయి జమ చేసి కింది స్థాయి విజయవాడ పై స్థాయి వరకు అన్ని సెక్షన్ల అధికారులతో లావాదేవీలు కొనసాగుతూ బినామీ జీవోల ద్వారా ఏ గ్రేడ్ ఖనిజం కొనుగోలు చేసి వాయువుకు ఆయువు తోడైనట్లు ఆయన వ్యాపారం 3 పువ్వులు, 6 కాయలుగా జరుగుతోంది. ఇటీవల అక్రమ ముగ్గురాయి తరలింపులో కొంత ముత్తం రాయిని ఓ ఎక్స్‌పోర్టు కంపెనీ అక్రమంగా సరఫరా చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా అక్కడ పని చేస్తున్న ఉద్యోగులు, వివిధ శాఖల్లోని వవారు ఆ ఎక్స్‌పోర్టర్‌కు మిల్లు యజమానికి బినామీలుగా వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. రాయి పక్కదారి మళ్లింపు విచారణ జరుగుతుండగానే కొంత మంది ఆ మిల్లు యజమాని పేరు తెలపడంతో ఎక్కడ చూసినా ముగ్గురాయి గురించే చర్చించుకోవడం విశేషం. ఏది ఏమైనా అక్రమ ముగ్గురాయిని తిరిగి రికవరీ చేసి నిందితులను శిక్షించాల్సిన అవసరం సంస్థ అధికారులపై ఉందని పలువురు ప్రజా సంఘాల నాయకులు, కార్మిక నాయకులు, స్థానికులు, ప్రతిపక్ష నాయకులు విజిలెన్స్ అధికారులను, ఏపీ ఎండీసీ అధికారులను కోరుతున్నారు.

## తాళ్లపాకలో వైభవంగా శ్రీవారి కళ్యాణం

### ఘనంగా అన్నమయ్య జయంతి వేడుకలు

**రాజంపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త**

పదకవితా పితామహుడు అన్నమయ్య 615వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాకలో అన్నమయ్య ధ్యానమందిరాన్ని రంగు రంగుల పూలతో అలంకరించారు. అన్నమయ్య విగ్రహానికి అభిషేకాలను నిర్వహించారు. పాలాభిషేకం చేశారు. అనంతరం విశేష హారతులు ఇచ్చారు. అనంతరం ధ్యానమందిరం ప్రాంగణంలోనే శ్రీవారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. కళ్యాణవేదిక వద్దకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఉత్సవరులను వేదపండితులు కళ్యాణవేదిక వద్దకు తీసుకు వచ్చారు. అర్చకుల వేద మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా శ్రీవారి కళ్యాణాన్ని నిర్వహించారు. పుణ్యాహ వచనం, పవిత్రహోమం, కంకణదారణ, మాంగళ్యదారణ, మంగళా శాసనం ఘట్టాలతో శ్రీవారి కళ్యాణం జరిగింది. చివరగా నక్షత్ర హారతి, మంగళహారతితో కళ్యాణోత్సవం ముగిసింది. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు టిటిడి అన్న ప్రసాదాలను ఏర్పాటు చేసింది. అంతకుముందు తాళ్లపాక ధ్యానమందిరంలో అన్నచార్య ప్రాజెక్టు కళాకారులు దస్తగిరి సంకీర్తన గోష్ఠిగానం నిర్వహించారు. అలాగే సాయంత్రం 6.30 గంటలకు అన్నమయ్య థీమ్‌పార్కులో శ్రీవారి ఊంజలసేవ ఘనంగా నిర్వహించారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు. కళ్యాణోత్సవంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపాకలో శ్రీవారి కళ్యాణం మహోత్సవం

## ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి

### కలెక్టర్ విజయ్ రామరాజు



**కడప, మే 6 ప్రభాతవార్త :**

లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు .శనివారం స్థానిక కలెక్టరేట్ లోని తన చాంబర్లో పిసి పీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన), డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ (డీఎల్ ఎంఎంఏఏ) జిల్లా స్థాయి కమిటీ పై వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ పోలీస్ అధికారులుతో కలెక్టర్ విజయ్ రామరాజు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... లింగ నిష్పత్తిలో అసమానతను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలకు నిర్వహించేవారిపై చట్టపరమైన శిక్షలు అమలు చేయాలన్నారు.ప్రైవేట్ హాస్పిటలలో, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ, భ్రూన హత్యలు జరగకుండా తనిఖీలు నిర్వహించి ఏదైనా అవకతవకలకు పాల్పడితే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రైవేట్ హాస్పిటల్స్ లో డెలివరీ అయిన పిల్లల బర్త్ సర్టిఫికెట్ వారి తల్లిదండ్రులకు త్వరగా అందించేలా చూడాలన్నారు. జిల్లాలో ఆరోగ్యకరమైన లింగ నిష్పత్తిని తీసుకురావాలన్నారు. అలాగే డెకాయ్ ఆపరేషన్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్ల పై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలన్నారు.చైల్డ్ మ్యారేజ్‌లపై నిఘా వుంచి జరగకుండా చూడాలని,ఇందుకోసం మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం సమన్వయంతో పని చేయాలన్నారు.పిసి పీఎన్డిటీ ఆక్ట్ పై విద్యాశాఖ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వామ్యులై పనిచేయాలని ఆయన వారికి సూచించారు. ఈ సమావేశంలో డిఎం%ఓ%హెచ్ ఓ. నాగరాజు, అడిషనల్ డిఎంహెచ్వో ఉమా మహేశ్వర్, ఐ.సి.డి.ఎస్ పి.డి రాణి,డిఎస్పీ షరీఫ్, దిశ సిఐ వినయ్ కుమార్ రెడ్డి,విద్యా శాఖ అధికారి దేవరాజ్,రిమ్స్ సూపరిడెంట్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ ఓ లు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, న్యాయ సేవధికార సంస్థ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండలంలో 79శాతం ఉత్తీర్ణత

**దువ్వూరు, మే 6, ప్రభాతవార్త:**

ఈ ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 79శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి శివజ్యోతి తెలిపారు. దువ్వూరు మండలంలోని 8 ప్రభుత్వ, 4 ప్రైవేటు పాఠశాలల్లో 480 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 381 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 99 మంది ఉత్తీర్ణత కాలేదన్నారు. బాలికల్లో 166 మంది పరీక్ష రాగా 158 మంది ఉత్తీర్ణత సాధించారని, వారిలో 8 మంది పాస్ కాలేదన్నారు. జిల్లా పరిషత్ హైస్కూళ్లలో 314 మంది పరీక్షలు రాగా వారిలో 223 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 71శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రైవేటు పాఠశాలల్లో 166 మందికి గాను 158 మంది ఉత్తీర్ణత సాధించి 95% సాధించారన్నారు. అలాగే 249 మంది బాలికలకు గాను 207 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురులో 231 మంది పరీక్షలు రాగా 174 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మండలంలో శ్రీసాయి హైస్కూలుకు చెందిన శ్రావ్య 590 మార్కులు, గుడిపాడు శంకరాచార్య పాఠశాలకు చెందిన ఎం.ఏక్తారెడ్డి 589 మార్కులు, శ్రీకాంత్‌రెడ్డి 586 మార్కులు సాధించారు. మాచనపల్లె జిల్లా పరిషత్ హైస్కూలకు చెందిన విద్యార్థి 580, నరేష్ 577 మార్కులు సాధించారు. మొత్తం మీద ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికల్లో 97 శాతం, బాలురలో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి పరీక్షల్లో మండలంలో బాలికలదే పైచేయి అని చెప్పవచ్చు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సిఎం కావాలి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



IVలో

## ఎస్ఎస్‌సి ఫలితాలలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

### విద్యార్థులను అభినందించిన హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి

**బద్వేలు అర్బన్, మే 06 ప్రభాతవార్త :**

శ్రీ కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 358 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా వారిలో 224 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లె వెంకట సుబ్బారెడ్డి తెలియజేశారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో భాగంగా బాలుర ఉన్నత పాఠశాలలో 224 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగా వారిలో 26 మంది 500 పైగా మార్కులు సాధించారు. ఎన్.వెంకట శివ 578, జి.మెర్సి రాణి 574, ఎన్.నవనీశ్వర్ రెడ్డి 566తో పాటు 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులు 224 మంది ఉత్తమ ఫలితాలు సాధించారంటే ఇంతటి విజయానికి కారణం తమ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులే అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఫలితాలు మరెన్నో సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు విద్యార్థులను అభినందించారు.



ఎన్.వెంకట శివ (578/600 మార్కులు) — మెర్సి రాణి (574/600 మార్కులు), — నవనీశ్వర్ రెడ్డి (566/600 మార్కులు)

## మండలంలో టెన్త్ టాపర్లు వీరే



**వాల్మీకిపురం, మే 6 ప్రభాతవార్త:**

మండలంలో ఈఏడాది పదవతరగతి ఫలితాలు ఆశించిన రీతిలో రాకపోవడం గమనార్హం, మండలంలోని మొత్తం 463 మంది పరీక్షలు రాయగా 319 మంది ఉత్తీర్ణత సాధించారు. 68 శాతం మాత్రమే ఫలితాలు సాధించారు. ఇందులో వాల్మీకిపురం జడ్పీ బాలికోన్నత పాఠశాలకు సంబంధించి 69 మందికి 40 మంది ఉత్తీర్ణత సాధించారు. మేఘన 574 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 107 మందికి గాను 59 మంది మాత్రమే ఉత్తీర్ణులైనారు. మండలంలోని గండబోయనపల్లెలో 25 మందికి 17 మంది ఉత్తీర్ణత సాధించారు. కొత్త మంచూరు హైస్కూల్ నందు 29 మందికి 26మంది ఉత్తీర్ణత సాధించారు. చింతపర్తి జడ్పీ హైస్కూల్ నందు 76 మందికి 59 మంది ఉత్తీర్ణత సాధించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 79 మందికి 71 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రిన్సిపాల్ మెహరున్నీసా బీబీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల హెచ్ఎంలు శ్రీదేవి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్తులను అభినందించారు. మ ండలంలోని చింతపర్తి విద్యాజ్యోతి హైస్కూల్ నందు సాదిక్ 580 మార్కులు సాధించినట్లు కరెస్పాండెంట్ కుమార్ తెలిపారు. స్వతంత్ర భారతి విద్యా సంస్థల నుంచి నవీన్ 570 మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్తులకు స్వీట్లు పెట్టి అభినందించారు.



## సేవాతత్పరుడు కొలిశెట్టి నాగరాజు

బద్వేలు అర్బన్, మే 06 ప్రభాతవార్త :



దాన, ధర్మాలకు ప్రతీకగా కష్టా లలో ఉన్నవారికి చేయూతనిచ్చే లక్ష్యంతో పలు ఆలయాల అభివృద్ధికి కొలిశెట్టి నాగరాజ చేస్తున్న సేవలకు అంతు లేదని ఆర్యవైశ్య వర్తక సం ఘం అధ్యక్షులు కె.వి.సుబ్బా రావు, వైస్ ప్రెసిడెంట్ మునగా చలమయ్య, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్, కమిటీ మెంబర్ సముద్రాల పుల్లయ్య అన్నారు. శుక్రవారం కొలిశెట్టి తారక్ హరీష్ జన్మ దినోత్స వం పురస్కరించుకొని మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు కమిటీ సభ్యుల చేతుల మీదుగా ప్రారం భించారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బా రావు మాట్లాడుతూ కొలిశెట్టి నాగరాజ నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడంలో వారికి వారే సాటి అన్నారు. అమ్మవారిశాల అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా వాసవీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలలో ముందుకొచ్చి వారి వంతు సహాయ సహకారాలు అందజేయడం అభినందనీయం అన్నారు. అలాగే పట్టణంలో ఆర్యవైశ్యులు ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటుం టే వారికి అవసరమైన ఆర్థిక నిధిని కూడా వారి వంతు సహాయం గా అందిం చడం జరిగిందన్నారు. అనంతరం కొలిశెట్టి నాగరాజాను శాలువాతో సత్కరించి, వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ని నాగేంద్ర, నూనె రెడ్డెయ్య, మదళ్ళపల్లె రాజేంద్ర ప్రసాద్, ఉరిమి నాగేంద్ర, నేలపాటి బాబు, చెక్కా అనిల్, సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు ప్రతి ఒక్కరికి అందాలి

– డీఎంహెచ్‌వో కొండయ్య



సంబేపల్లె, మే 6, ప్రభాతవార్త:

వ్యాధి నిరోధక టీకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని జిల్లా వైద్య అధికారి క ఒండయ్య అన్నారు. శనివారం ఆయన సంబేపల్లె మండల పరిధిలోని ఎర్రగుంట్ల, పీఎన్ కాలనీ, కట్టుగుట్టపల్లిలోనే వ్యాధి నిరోధక టీకా సెంటర్లను ఆయన తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లోనే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ పలు అంశాలపై వారితో చర్చిం చారు. వ్యాధి నిరోధక టీకా ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. టీకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కోల్డ్ చైన్ సిస్టంలో సక్రమంగా అమలు చేయాలని ఏఈఎఫ్ఐ కిట్లను ప్రతి సెంటర్‌లో ఉపయోగించాలని ఓపెన్ వైల్ పాలసీని అమలు చేయాలన్నారు. ఎన్‌సీడీ సీడీ ఐడీలను ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలో ఎక్కువగా చేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బల రాంరాజు, ఎంఎల్‌హెచ్‌పీలు ఏఎన్‌ఎంభాగ్యలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా తీర్పు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

కడప లీగల్, మే 6, ప్రభాతవార్త:

ఏపీ హైకోర్టు వారి ఆదేశాను సారంగా 'అతని పవిత్రత కేశవా నంద భారతి శ్రీ పదగల వర్సెస్ కేరళ రాష్ట్రం'లో సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా తీర్పు ఇచ్చి 50 సంవత్స రాల సందర్భంగా దీని ప్రాముఖ్యత 'పై అవగాహన కార్యక్రమం/ఉపన్యాస కార్యక్రమాన్ని న్యాయ సేవా సదన్, కడప నందు బార్ అసోసియేషన్ సభ్యులకు మరియు లా విద్యార్థులకు నిర్వహించారు. కార్యక్రమంలో వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సి.ఎన్. మూర్తి, 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి గీతా, అడిష నల్ సీనియర్ సివిల్ జడ్జీ, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ జిల్లా న్యాయసేవాధి కార సంస్థ ఎం.ప్రదీప్‌కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ ప్రసూన, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ భార్గవి, బార్ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, లా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 8 నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

దువ్వూరు, మే 6, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని గ్రంథాలయంలో ఈనెల 8వ తేదీ నుంచి జూన్ 11 వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధి కారి శ్రీనివాసరావు తెలిపారు. వేసవి కాలంలో విద్యార్థులు ఎండలో తిరగకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరం లో చిత్రలేఖనం, కథలు చదవడం, చదివించడం, క్యారమ్స్, చెస్, ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన వచ్చున్నారు.

## ముగిసిన విరామ బైబిల్ పాఠశాల తరగతులు

చిన్నారులకు ఆరు రోజుల పాటు ఆధ్యాత్మిక బోధన



జమ్మలమడుగు, మే 6, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని యోహావా రోహి ప్రార్థనా మందిరంలో ఈనెల 1వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు విరామ బైబిల్ పాఠశాల తరగతులు శనివారంతో ముగిశాయి. దైవ సేవకులు మధుబాబు ఆధ్వర్యంలో హైదరాబాదుకు చెందిన వీబీఎస్ ఉపాధ్యాయులు జయకుమారి, మేరీ, స్నేహలతలు నిర్వహించిన ఈ తరగతులకు దాదాపు వెయ్యి మంది విద్యార్థులు హాజర య్యారు. చిన్నారులు బాల్యం నుంచే నీతి, యథార్థతతో కూడిన ప్రవర్తన అలవరుచుకోవాలని, క్రీస్తు ఏసు మంచి సైనికుడిగా జీవించాలని ఉపాధ్యాయులు బోధించారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించే రీతిగా ఆటలు, పాటలు, నాటికలతో ఆహ్లాదకర వాతావరణంలో ఆరురోజుల పాటు సాగిన వీబీఎస్ తరగతులు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీనులకింపైన చక్కటి సంగీతం, సుమధుర స్వరాలతో ఆలపించిన పాటలు, ప్రొజెక్టర్ ద్వారా చూపించిన సందేశాలు చిన్నారులను అలరించాయి. విరామ బైబిల్ పాఠశాల ముగింపు సందర్భంగా శనివారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు సమీపంలోని జాన్స్ హైస్కూలు నుంచి పాత బస్టాండు వరకు ర్యాలలీ కొనసాగింది. కార్యక్రమంలో దైవ సేవకులు మధుబాబు, సంఘ పెద్దలు సింహం దేవ భూషణం, విక్టర్ స్వామినాథన్, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రం అప్పులపాలు



సంబేపల్లె, మే 6, ప్రభాతవార్త:

రాష్ట్ర సీఎం జగన్ సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని సంబేపల్లె తెదేపా మండల నాయకులు మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి అన్నారు. శని వారం రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సంబేపల్లె మండల పరిధిలోనే గుట్లపల్లి పంచాయతీ లో వైఎస్ఆర్.నగర్ గుడియవాండ్లపల్లె హరిజనవాడ, హరిజనవాడ వడ్డేపల్లి గుట్టపల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు చిన్న రెడ్డయ్య యాదవ్ క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విస్ణువర్ధన్‌రెడ్డి, నారా ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి సీఎం జగన్ అవలంభిస్తున్న వైఖరిపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పెట్టిన పథకాలు అవి సంక్షేమ పథకాలు కావని ఓటు బ్యాంకు కోసం ఈ పథకాలు పెట్టారని ఆయన ప్రజలకు వివరించారు. ధరలు పెంచి ప్రజలపై భారం మోపారని వివరించారు. ధరలు పెంచి ప్రజలపై పెను భారం పెట్టారని ఈ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని తెలిపారు. మన రాష్ట్రానికి కర్మ పోవాలంటే వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిను గద్దె దింపి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు, లక్ష్మయ్య నాయుడు, గోపినాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుబ్బరాజు యాదవ్, నాగరాజా నాయుడు, అశోక్‌నాయుడు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## 10 ఫలితాలలో సాయి చైతన్య విద్యార్థుల ప్రతిభ

బద్వేలు అర్బన్, మే 06 ప్రభాతవార్త :



శనివారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఎస్ఎస్‌సి ఫలితాలలో భాగంగా బద్వేలు పట్టణంలోని శ్రీ సాయి చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ పంగా సౌజన్య లక్ష్మి అన్నారు. పి.సౌజన్య 588 మార్కులు, ఎ.వి.సాయి బృంధ 582 మార్కులు, ఎస్.కె. ఆసిఫ్ 578, కె.వి.సాయి సునీల్ 577, సి.వి.శివకాశి రెడ్డి 574, ఎస్.సాత్విక్ 573, డి.వి.మధు 574, శ్రీవల్లి 572, పి.వి.సునీల్ 570 మార్కులు సాధించగా మరో 9 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు, 16 మంది విద్యార్థులు 500 పైగా 25 మంది విద్యార్థులు సాధించారని, 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సౌజన్య లక్ష్మి అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ఇందుకు క్రమ శిక్షణతో కూడిన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులే అన్నారు. ఈ ఘన విజయానికి కారకులైన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు సంతోషకరం

– ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు



బద్వేలు అర్బన్, మే 06 ప్రభాతవార్త :

వేసవి కాలం మొదలు ప్రతిరోజూ ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు చలివేంద్రం వద్ద దాతల సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం సంతోషకరం అని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు అన్నారు. శనివారం మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద పేర్ల పిచ్చయ్య, సతీమణి విజయకుమారి, కుమారుడు వెంకట శివనాథ్, భార్య అమృత లక్ష్మి కుటుంబ సభ్యుల సహకారంతో 300 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ట్రెజరర్ పెసల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, మున్సిపల్ సిబ్బంది సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జమ్మలమడుగు నుంచి పోలతలకు ప్రత్యేక బస్సు

జమ్మలమడుగు, మే 6, ప్రభాతవార్త:

ఏపీఎస్ ఆర్టీసీ జమ్మలమడుగు డిపో వారు ప్రతి సోమవారం జమ్మలమడుగు నుంచి పోలతలకు బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని జమ్మలమడుగు డిపో అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు తెలిపారు. సోమ వారం ఉదయం 6 గంటలకు జమ్మలమడుగు నుంచి బయలుదేరి 10 గంటలకు పోలతలకు చేరుతుం దన్నారు. పోలతల నుంచి మధ్యా హ్నం 3 గంటలకు బయలు దేరి రాత్రి 7 గంటలకు జమ్మలమడుగు చేరుతుందని జమ్మలమడుగు–పోలతల రానుపోను రూ.380 మాత్రమే అని తెలిపారు. ఈ అవకాశాన్ని జమ్మలమడుగు పట్టణ, చుట్టుపక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## క్షేత్రస్థాయి సిబ్బందితో ఏడీఏ సమావేశం



జమ్మలమడుగు, మే 6, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం వ్యవసాయాధికారి కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో ఏడీఏ వెంకట సుబ్బయ్య మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి కలిసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఆర్‌బీకే సిబ్బంది డ్రోన్ పరికరాలకు సంబంధించి రైతులతో మాట్లాడి డ్రోన్ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే సకాలంలో పీఎం కిసాన్ ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతుల వివరాలను సేకరించి వారితో ఈకేవైసీపీ చేయించాలన్నారు. అనంతరం వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ పొలంబడి కార్యక్రమానికి సంబంధించి మండలానికి కేటాయించిన ప్రకారం పత్తి పంటలో నాలుగు పొలంబడులు మరియు వేరుశనగ పంటలో 2 పొలంబడులు నిర్వహించాలని ఉన్నతాధికారులు కేటాయించారని తెలిపారు. పొలంబడి కార్యక్రమాన్ని రూపొందించి ఏడీఏ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ప్రతి రోజు సీఎంయాప్, వైఎస్ఆర్ యాప్ సకాలంలో అప్‌డేట్ చేయాలని అలాగే రికార్డులు పూర్తిస్థాయిలో రాసి ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది, రామచందర్‌రెడ్డి, వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు అడిగే హక్కు వైసిపికే ఉంది

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 6, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఉందని టిడిపి ప్రజల ముం దుకు వెళ్లి ఓటు అడిగే హక్కు కోల్పోయారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివా రం పట్టణంలో సుమారు 200 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం పరిశీలిం చేందుకు రాష్ట్ర మున్సిపల్ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కొన్నిటిని పర్యవేక్షించేందుకు మరికొన్నిటిని ప్రారంభించేందుకు విచ్చేసిన మంత్రి సురేష్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేందుకు కడప ఎంపీ అవినాష్ రెడ్డి మంత్రి ఆదిమూలపు సురేష్ సహకారం మరువలేనిది అన్నారు. చంద్ర బాబు పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రైతు రుణమాఫీ డ్వాక్రా రుణమాఫీ లాంటి ఎన్నో వాగ్దా నాలు అమలు చేయలేదని విమర్శించారు వెళ్లి ఓటు అడిగింది తెలుగుదేశం పార్టీ నైతిక హక్కు కోల్పోయిందని పేర్కొన్నారు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన వైసిపి ప్రభుత్వానికి మాత్రమే ప్రజలను ఓటు అడిగే హక్కు ఉంద న్నారు. అన్ని రకాలుగా ప్రజలకు సేవ చేస్తున్న తనపై ప్రతిపక్షాలు అవినీతి మరకలు అందించే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు జరుగు తున్న అభివృద్ధి పనులపై బురదల్లే ప్రయత్నం సరికాదన్నారు. నియోజకవర్గం లో గత 30ఏళ్లుగా పాల కులు నిర్లక్ష్యం వల్ల ఎలాంటి అభివృద్ధి జరగలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగేళ్లలో ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు స్థానిక టిడిపి నాయకులు జరుగు తున్న అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నంలో దుష్ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు.

## లక్ష్మినరసింహస్వామి కళ్యాణానికి అతికారి దినేష్ దంపతులు హాజరు

ఆలయ అభివృద్ధికి రూ. 1,01,116లు విరాళం

రాజంపేటఅర్బన్ మే 6, ప్రభాతవార్త



భువనగిరి లక్ష్మి నరసింహా స్వామి కల్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కుటుంబ సమేతంగా విచ్చేసిన జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేదపడితులు ఆయనకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించి దీవించారు. కార్యకర్తలు, అభిమానులతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం స్వామి వారి గుడికి అతికారి దినేష్ రూ.1.01.116/-విరాళం అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కోలాటం హరికృష్ణ, కోలాటం నరసింహ, ఏనుగుల మల్లి, శంకరయ్య, కోండ హరి, మనోజ్, వెంకటరమణ, క్రిష్ణమూర్తి, గోపాల్, ఉగ్రరం హేమంత్, కొండలగారి రవి, పోకూరి రవి పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో సాయిబాబా స్కూల్ విజయకేతనం

కడప మే 6, ప్రభాతవార్త



పదవ తరగతి ఫలితాలలో సాయిబాబా స్కూల్ విజయకేతం ఎగుర వేసినట్లు కరస్పాండెంట్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు 31 మందికి 550కి పైగా మార్కులు రావడం సంతోషంగా ఉందని చెప్పారు. 67మందికి 500మార్కులు వచ్చాయన్నారు. విద్యార్థులు ఇంతటి అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకోవడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.

## పది ఫలితాలలో పవన్ స్కూలు ప్రభంజనం

కడప ఎడ్యుకేషన్, మే 6, ప్రభాతవార్త:



పదో తరగతి పరీక్షల ఫలితాల్లో కడప నగరంలోని అక్కాయపల్లెలో ఉన్న పవన్ ఈఎం హై స్కూలు విజయఢంకా మోగించింది. పవన్ విద్యా సంస్థల అధినేత లెక్కల జోగిరామిరెడ్డి తెలిపారు. వంద శాతం ఫలితాలు సాధించడమే కాక చరణ్‌కుమార్‌రెడ్డి 600లకు గాను 588 మార్కులు సాధించి స్కూలు టాపర్‌గా నిలిచాడు. అక్షయ 585 మార్కులతో 2వ స్థానం, శ్రీని వాసులు 579 మార్కులు సాధించి 3వ స్థానంలో నిలవడం జరిగింది. 80 మందిలో 500లకు పైగా మార్కులు సాధించిన వారు 50శాతం మంది అని కరస్పాండెంట్ తెలిపారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

## రేపటి నుండి వేసవి విజ్ఞాన శిబిరాలు

చాపాడు మే 6, ప్రభాతవార్త

రేపటి నుండి జూన్ 11వ తేదీ వరకు గ్రంధాలయశాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి. శివక శంకర్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరాల యందు విద్యార్థులకు పుస్తక పఠనము, చిత్ర లేఖనము, స్పోకెన్ ఇంగ్లీష్, అన్నమయ్య కీర్తనలు నేర్పించ నున్నట్లు ఆయన తెలిపారు. అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

## యువతి అదృశ్యం

చాపాడు మే 6, ప్రభాతవార్త

మండలంలోని సిద్ధారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రూపనగుడి భాను 18 సంవత్సరాలు, యువతి అదృశ్యమైనట్లు చాపాడు ఎస్సై మైనుద్దీన్ తెలి పారు. ఈనెల 3న ఇంటి నుండి వెళ్లిన భాను తిరిగి రాకపోవడంతో, బంధువులకు సమాచారం ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో ఆమె తండ్రి రూపనగుడి బాబయ్య ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై తెలిపారు .

## జిల్లా గ్రంథాలయ సమ్మర్ క్యాంపు గోడపత్రాలు విడుదల

ప్రొద్దుటూరు మే 6, ప్రభాతవార్త



వైయస్సార్ జిల్లా గ్రంధా లయ సంస్థ ఆధ్వర్యంలో మే 8 నుండి జూన్ 11 వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపు గోడపత్రాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ లింగాల ఉషా రాణి ఆధ్వర్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ ఎమ్మెల్యే రాచపల్లి శివ ప్రసాద్‌రెడ్డి సమ్మర్ క్యాంపు గోడపత్రాలను శనివారం ప్రొద్దుటూరలో విడుదల చేశారు. సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా గ్రంధాల సంస్థ నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు విజయవంతం కావాలని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ ఎమ్మెల్యే రాచమల్లి శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ గ్రంథాల సంస్థ నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు లింగాల రామలింగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీర్ ఉద్దీన్, సెకండరీ గ్రేడ్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జి స్థానిక శాఖ గ్రంధాలయ అధికారిని తిరుపతమ్మ నంద్యాల సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అతినీతి అక్రమాలు ప్రశ్నించినందుకే కేసులు

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు మే 6, ప్రభాతవార్త



వైసీపీ నాయకుల అవి నీతి అక్రమాలపై ప్రశ్నించే తెదేపా నాయకుల పైన అక్రమ కేసులు పెట్టి వేధించడం ప్రభుత్వానికి పాలనలో బాగమైందని తెలుగు యువ త రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబో తుల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శని వారం ప్రొద్దుటూరు టిడిపి పట్ట ణాధ్యక్షుని కార్యాలయంలో తెలుగు యువత ప్రొద్దుటూరు కార్యదర్శి పల్లా సాయిరాంతో కలిసి పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియో జక వర్గము చక్రయపేట మండలం సురభి గ్రామంలో ఆరు రోజుల క్రితం తెలుగుయువత జిల్లా ప్రధాన కార్య దర్శి విజయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేసి 4రోజులు హింసించి వేధించి జైలుకు పంపడం దుర్మార్గమైన చర్యగా అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పై అధికారం అడ్డు పెట్టుకొని వైసీపీ నాయకులు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇలాంటి తప్పుడు కేసు లను జిల్లా టిడిపి తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు ఆరు నెలల్లో ముగిసే వైసీపీ ప్రభుత్వంలో ఇటువంటి దుర్మార్గాలు పెరిగిపోయాయని విమర్శించారు వైసీపీ నాయకులు తెదేపా నాయకుల మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదన్నారు. రాబోయే తెదేపా ప్రభుత్వంలో రెండింతలు మూల్యంచెల్లించుకోక తప్పదని ఘాటుగా హెచ్చరించారు.

## అన్నదానంతోనే నాకు ఆత్మ సంతృప్తి

సీమాంధ్ర బిసి సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు మే 6, ప్రభాతవార్త



తన తండ్రి స్వర్గీయ చల్లా శివరామయ్య ఆశయాలకు అనుగుణంగా ఆకలితో అలమ టిస్తున్న పేదలకు కడుపునిండా భోజనం పెట్టి అన్నదానం చేయడం లోనే తనకు ఆత్మ సంతృప్తి నిస్తుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని అర్చన హాలు సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ప్రదీప్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించడం చల్లా రాజ గోపాల్ కే సాధ్యమని ఆయన కొనియాడారు. చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ తన తండ్రి చర్ల శివరామయ్య ఆశయాల మేరకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించామని, ఈ కార్యక్రమం దిగ్విజయంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుని రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ రామమునిరెడ్డి, సిపిఎం నాయకులు సత్యం, మూరబోయిన శ్రీనివాసుల యాదవ్ బాలగంగాధర్ యాదవ్, పంచగాళ్ల వెంకటరమణ, నాగ ప్రసాద్, మునయ్య యాదవ్, కదిరి సంజీవ రాయుడు, గండి ఆంజనేయులు, సోములవారిపల్లి కొండయ్య, లాయర్ సుదర్శన్, ధర్మల్ రాజశేఖర్, రాజు, అర్చనపల్లి చంటి, చౌడం రవి, షావలి జయచంద్ర, బలప నూరు శ్రీనివాసులు, చింతల రాఘవేంద్ర, కుంచల ఓబులేష్ యాదవ్, బంగి శివప్రసాద్, సీతంపల్లి రమణ, ప్రభాకర్, అన్వర్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు మే 6, ప్రభాతవార్త



రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు శనివారం సాయంత్రం స్థానిక మైదుకూరు రోడ్డులోని డిసి ఎస్ ఆర్ కాలనీలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజ లకు వివరించారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం ఇప్పటికే అప్పుల పాలై అధోగతికి చేరుకుందని విమర్శించారు రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉన్నట్లు తెలిపారు. కేవలం ప్రతిపక్ష టిడిపి నాయకుల పై వేధింపుల పై ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిలో లేదని విమర్శించారు సంక్షేమం పేరుతో ప్రజలకు పది రూపాయలు ఇచ్చి పనుల రూపంలో వంద రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదిం చేందుకు ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తు న్నట్లు తెలిపారు. కార్య క్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ముక్తియార్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్ మహమ్మద్ గౌస్, దాదాపీర్, మెకానిక్ రసూల్, షరీఫ్, కాసింవల్లి, గురప్ప రామ చంద్రారెడ్డి, గోపవరం గౌస్, పట్నం మా భాష, శివ, పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరును కార్పొరేషన్ చేసేందుకు సిద్ధం

### మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రొద్దుటూరు మే 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సి పాలిటీ కార్పొరేషన్ అయ్యేందుకు సర్వహంగులు ఉన్నాయని ప్రజలు కోరితే కార్పొరేషన్ చేసేందుకు సిద్ధమని రాష్ట్ర మున్సిపల్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు శనివారం ప్రొద్దుటూరులో 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పర్యవేక్షణ ప్రారంభోత్సవాలలో పాల్గొనేందుకు ప్రొద్దుటూరులో పర్యటించారు ఈ సందర్భంగా టూ టౌన్ బైపాస్ లోని థర్డ్ కాలనీ పార్కు శ్రీరాముల పేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రం జిల్లా ఆసుపత్రి దగ్గర రోడ్డును ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం విలేఖ రుల సమా వేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి ప్రొద్దు టూరు అభివృద్ధిపై సమగ్రమైన అవగాహన ఉందని అన్నారు. ప్రొద్దు టూరు ప్రజలు భవిష్యత్తులో త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోకూడదని 120 కోట్ల తో అమృత్ పథకం ద్వారా నిత్యం త్రాగునీటిని అందించేందుకు పనులు పూర్తి చేశారన్నారు. గత 30 ఏళ్లుగా ప్రొద్దుటూరు పట్టణం ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు పై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. వైసీపీలో అసంబతి రాగం అందుకున్న నేతలపై అభిప్రాయం చెప్పమని విలేకరులు ప్రశ్నించగా పార్టీలో చిన్న చిన్న భేదాభిప్రాయాలు ఉంటాయని వాటన్నిటినీ అధిగమించి ఐకమత్యంతో తిరిగి అధికారం చేపడతామని పేర్కొన్నారు సమావేశంలో స్థానిక ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ జేష్టాధి శారద మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ రాయల సీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ వివి రమణయ్య కౌన్సిలర్లు వరికుటి ఓబులరెడ్డి ఇర్ఫాన్ బాషా భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం




వేంపల్లె, మే 6, ప్రభాతవార్త

వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అభినందించారు. మోపూరి సమత 595 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. 164మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. జి.వర్షిత 591, కిషోర్, పి.జి.యశ్వంత్ 587, మౌల్యశ్రీ 586, అమృతవర్షిణి 584, కె.లిఖితశ్రీ 581, ఆర్‌సుదీప 581, ఎం.లక్ష్మిచరిత 580, కె.నందిని 580 మార్కులు సాధించారన్నారు. 70మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించారన్నారు. విద్యార్థుల ప్రతిభ పట్ల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## పది ఫలితాల్లో శ్లోకా పాఠశాల విద్యార్థుల ప్రతిభ



వేంపల్లె, మే 6, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని శ్లోకా ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపారు. సాయిశిరీష, సోఫియా కౌసర్ విద్యార్థులు 588మార్కులు సాధించారు. సాత్విక ఏంజల్ 580, వైవి జశ్వంత్‌రెడ్డి 576, వివేకానందరెడ్డి 564, రోహిత్ 564, రేవంత్ 563 మార్కులు సాధించారు. అలాగే 550కి పైగా నలుగురు విద్యార్థులు మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని తమ పాఠశాల విద్యార్థులు సాధించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి ఫలితాలలో ఏవిఆర్ పాఠశాల విద్యార్థుల హవా

### విద్యార్థులను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ రహ్మతుల్లా



బద్వేలు అర్బన్, మే 06 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం వెలువడిన 2023వ సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఏవిఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఎస్.హరినాథ్ 584/600, వై.సింధూర 577/600, పి.వి.వీణా కుమారి 569/600, సి.ఖలిక్ బాష 562/600, వల్లంకొండు వెంకటఅనీత్ 552/600, ఎస్.దావూద్ 517/600, కె.విష్ణువర్ధన్ 513/600, వైష్ణవి 508/600, జయవర్ధన్ 506/600 మార్కులతో పాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రహ్మతుల్లా అభినం దించారు. అనంతరం కరస్పాండెంట్ రహమతుల్లా మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించా రంటే క్రమశిక్షణతో కూడిన విద్య, నిరంతర ఉపాధ్యాయుల పర్యవేక్షణతోనే సాధ్యమైం దన్నారు. విద్యార్థులు పై తరగతులకు తొలిమెట్టు 10వ తరగతి అని, భవిష్యత్తులో ఇటువంటి ఉత్తమ ఫలితాలు మరెన్నో సాధించి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలని విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ వైద్యునికగా సాయిచరణ్

మదనపల్లె, మే 6 ప్రభాతవార్త :



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఎన్.సాయి చరణ్ నూతన వైద్యునిగా శనివారం బాధ్యతలు చేపట్టారు. పట్టణంలోని ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఎన్.చంద్ర కుమారుడైన డాక్టర్ సాయిచరణ్ సొంత ఊరిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా నియామకం కావడం పట్ల పలువురు ఆయనను అభినందించారు. ఈ సందర్భగా వైద్యులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందకు కృషి చేస్తానన్నారు. సొంత ఊరిలో వైద్య చికిత్సలకు అవకాశం కల్పించడం పట్ల ఎమ్మెల్యే నవాజ్‌బాషా, సూపరింటెండెంట్ పద్మాంజలికి అభినందనలు తెలిపారు.

## ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో ఆర్.శ్రీనివాసులరెడ్డి

కడప వైద్యవిభాగం, మే 6, ప్రభాతవార్త:



హైదరాబాదు పార్లమెంట్ కార్వనలో జరిగిన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవానికి ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌రావు, చంద్ర శేఖర్‌రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అంటూ పార్టీ స్థాపించిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావును కొనియాడారు.

## భూపరిహారం పెంచి ఆదుకోండి

### ఆర్డీఓ సమీక్షలో రైతులు డిమాండ్



మదనపల్లె, మే 6 ప్రభాతవార్త :

భూపరిహారం పెంచి ఆదుకోవాలంటూ కురబలకోట మండల రైతులు ఆర్డీఓ ఎంఎస్ మురళిని కోరారు. ముదివేడు రిజర్వాయర్‌కు సంబంధించి ఇండ్లు కోల్పోతున్న వారికి ఇండ్ల నిర్మాణ స్థలాలకు సంబంధించి శనివారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో రైతులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో నేషనల్‌హైవే రోడ్డు విస్తరణకు గానూ భూములు కోల్పోయిన వారికి అప్పట్లో ప్రభుత్వం ఎకరాకు రూ.27లక్షలు భూపరిహారం ఇచ్చిందని, అదే తరహాలోనే రిజర్వాయర్‌కు సంబంధించి ఇండ్ల నిర్మాణాలకు గానూ ఎకరాకు రూ.27లక్షలపైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ముదివేడు రిజర్వాయర్ నిర్మాణంలో 230ఇండ్లు కోల్పోతుండడం వల్ల ఆర్‌అండ్‌ఆర్ కింద వీరికి ముదివేడు క్రాస్ సమీపంలోని ఠాణామిట్ట వద్ద 37ఎకరాల్లో ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇండ్ల నిర్మాణాలకు గానూ ఎకరాకు రూ.12నుంచి 18లక్షల వరకు పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. రైతులు సహకరించి భూమిని ఇవ్వాలన్నారు. రైతులకు తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకొంటామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌డిసి గోపాలక్రిష్ణ, ఇరిగేషన్ ఈఈసురేంద్రరెడ్డి, పిఆర్‌ఓ కులదీప్‌రెడ్డి, అటవీశాఖ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో పాలు డిప్యూటి తహశీల్దార్ నవీన్ పాల్గొన్నారు.

## యాసికా అకాడమిలో ఇంటర్న్‌షిప్

మదనపల్లె, మే 6 ప్రభాతవార్త :




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పట్టణంలోని కదిరిరోడ్డులో ఉన్న యాసికా అకాడమిలో ఇంటర్న్‌షిప్‌లు ఇవ్వనున్నట్లు అకాడమి డైరెక్టర్ యశ్వంత్ తెలిపారు. ఈ ప్రోగ్రామ్ కోసం మూడు వేర్వేరు కంపెనీలు పోటీ పడగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి యాసికా అకాడమిని ఎంపికచేయడం జరిగింది. విద్యార్థులు విలువైన ఆచరణాత్మక అనుభవాన్ని పొందేందుకు, వారి కెరియర్ అవకాశాలను మెరుగుపరచడానికి ఇంటర్న్‌షిప్‌లు నిర్వహించడంలో అకాడమికి ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు. యాసికా అకాడమి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మధ్య సహకారంతో ఇంటర్న్‌షిప్ జరుగుతుందని తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో జ్ఞానోదయ స్కూల్ టాప్

మదనపల్లె, మే 6 ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోనే టాప్‌గా వచ్చాయి. బి.హిమబిందు అనే విద్యార్థినికి 585మార్కులు, ఆర్.దీన అనే విద్యార్థినికి 579, అర్బీన్‌తాజ్ అనే విద్యార్థినికి 570, మదీహా అనే విద్యార్థినికి 569, తఫీమ్ అనే విద్యార్థినికి 563మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్‌రావు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ జోళిపాలెం భవానిప్రసాద్, అధ్యాపక బృందం అభినందించారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

రామసముద్రం, మే 6 ప్రభాతవార్త :

మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పుంగనూరు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు మేనేజ్‌మెంటు తెలిపారు. మాలేనత్తం పంచాయితీ చింపారపల్లెలో ఒక అంగన్‌వాడీ కార్యకర్త, ఈ ఫోస్టు పూర్తివివరాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు పుంగనూరు కార్యాలయంలో ఈనెల 11లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిశీలన

### విద్యాకమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్



పీలేరు, మే 6 ప్రభాతవార్తః

స్తానిక సంజయ్‌గాంధీ డిగ్రీ కళాశాలను రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోలాభాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో కోర్సులు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై ఆరాతీశారు. కళాశాలలోని తరగతి గదులను, ఆటస్థలాన్ని, బాలికల వసతిగహాన్ని రాష్ట్ర నైపుణ్యాభివద్ది కేంద్రాన్ని పరిశీలించారు. కళాశాల సిబ్బందితో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ విద్యలో పలు విప్లవాత్మక మారు ్పలకు శ్రీకారంచుట్టిందని వాటిని అనుగుణంగా రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలను తీర్చిదిద్దుతున్నట్లు కమిషనర్ తెలియజేశారు. కళాశాల అభివద్ది ప్రిన్సిపాల్ కషి చేయాలని ఈసందర్భంగా ఆయన ప్రిన్సిపాల్ కషి చేయాలని ఆయన ప్రిన్సిపాల్‌కు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీనివాసులురెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా సైనిక్ దళ్ యూత్ అధ్యక్షులుగా మలతోట నరేష్ ఎంపిక



పీలేరు, మే 6 ప్రభాతవార్తః

తిరుపతి ఎస్ఎస్‌డీ కార్యాలయంలో సమతా సైనిక్ దళ్ జాతీయ అధ్యక్షులుగా దిగంబర్‌బకాంబ్లే చేతులు మీదుగా అన్నమయ్య జిల్లా సైనిక్ దళ్ యూత్ అధ్యక్షులుగా మలతోట నరేష్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నియమితుడైన నేను స్థాపించిన సమతా సైనిక్ దళ్ బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి ఉద్యమాల సర్వతోముఖాభివృద్ధి కొరకు ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణ కొరకు ఈదేశంలోని నిరుపేద బడుగు, బలహీన వర్గాల కొరకు వారి న్యాయమైన హక్కుల పోరాటాన్ని బలోపేతం చేయడం కొరకు బాబాసాహెబ్ ప్రేరణ ఆలోచన విధానానికి ప్రతి బద్దుడునై నా ప్రజల రక్షణ కోసం అభివద్ది కోసం ఉన్నతికోసం మొదలు పెట్టిన పోరాటంలో సమతా సైనికునిగా క్రమశిక్షణా యుతమైన దఢ సంకల్పంతో కార్యబద్దుడనవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను. ఈకార్యక్రమంఓల సుదాకర్, చిరంజీవి, సురేష్, కళ్యాన్ గండికోట సుబ్రమణ్యం, గోవర్ధన్, రెడ్డి కుమార్, శివ, మంజునాథ పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సీ ఫలితాలలో వీఎస్ఎన్ విద్యార్థుల ప్రభంజనం

పీలేరు, మే 6 ప్రభాతవార్తః



స్థానిక తిరుపతి రోడ్డు మార్గంలోని వీఎస్ఎన్ సిద్దార్థ పాఠశాల విద్యార్తులు ఎస్ఎస్‌సీ పరీక్షలలో ప్రథమ స్థానం లో నవ్యశ్రీ (593), ద్వితీయస్థానం మహమ్మద్ తాంబ్ (591), తతీయ స్థానంలో దివ్య (589) మార్కులు సాధించారని ఇంతటి ఘన విజయం సాధించడానికి కారణమైన కరెస్పాండెంట్ మాధవి అభినందించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్య క్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మాధవి, ప్రిన్సిపాల్ సురేష్, బాబురెడ్డి, సాయిసత్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీచైతన్య విజయకేతనం



కడప ఎడ్యుకేషన్, మే 6, ప్రభాతవార్త:

పదో తరగతి పరీక్ష ఫలితాలలో 8 మంది విద్యార్థులకు గాను ఒక్క శ్రీ చైతన్య నుంచి ముగ్గురు విద్యార్థులు 597 మార్కులు సాధించి విజయకేతనం ఎగుర వేశారని శ్రీచైతన్య స్కూలు డైరెక్టర్ సీమ తెలిపారు. కడప జోన్ నుంచి టాప్ మార్కులు 595, 590 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 17 మంది, 580 ఆపై మార్కులు సాధించిన విద్యార్థులు 140 మంది, సబ్జెక్టుల వారీగా వందకు వంద మార్కులు సాధించిన విద్యార్తులు మొత్తం 211 మంది 7 బ్రాంచ్‌ల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయని ఆ జోన్, ఏజీఎం రమణయ్య తెలిపారు.

## విద్యారంగంలో ఆశాస్త్రీయ భావజాలాన్ని అడ్డుకుందాం

పీలేరు, మే 6 ప్రభాతవార్తః




విద్యారంగంలో అశాస్త్రీయ భావజాలాన్ని అడ్డుకుందాం అని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ విక్కీ మహేసరీ పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణంలోని ఎన్జీవో హోంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా విస్తతస్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ విక్కీ మహేసరి, మాజీ జాతీయ ఉపాధ్యక్షులు కా మ్రెడ్ గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి విద్యార్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్బంగా వీరు మాట్లాడుతూ విద్యారంగంలో ఆశాస్త్రీయ భావాజాలమును అడ్డుకుందామని పిలుపునిచ్చారు. శాస్త్రీయ బావజాలంను అభివద్ది చేయవలసిన ప్రభుత్వం మూఢనమ్మకాలను ప్రోత్సహించే విధంగా పాఠా ్యంశాలను మార్చాలనుకోవడం దుర్మార్గమైన చర ్య అని డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలను మార్చాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలలో నుంచి తొలగించి తద్వారా మూఢనమ్మకాలను చదువుకున్నటువంటి విద్యార్తులపై విశబీజాలు నాటడానికి కావలసినటువంటి ప్రయత్నాలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని ఇప్ప టికైనా కుటిల ప్రయత్నాలు మానుకోకపోతే విద్యార్థులు ఏకమై భవిష్యత్తు పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు లవకుమార్, కోటేశ్వరరావు, విశ్వనాథ నాయక్, సాంబశివ, సౌందర్య, రాణి, పుల్లయ్య

## సంపద కేంద్రాలపై శ్రద్ద పెట్టాలి

వాల్మీకిపురం, మే 6 ప్రభాతవార్తః

సచివాలయాల ద్వారా సత్వరం ప్రజలకు సేవలు అందేలా సిబ్బంది పని తీరు మెరుగుపరుచుకోవాలని అన్నమయ్యజిల్లా పంచాయతీ ఐసీడీఎస్ అధికారిణి ధనలక్ష్మి అన్నారు. శనివారం ఆమె మండలంలోని జర్రావారిపల్లె పంచాయతీలోని గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఇక్కడ ప్రజలకు అందుతున్న సేవలు రికార్డులను పరిశీలించారు. తదుపరి వాల్మీకిపురంలోని సంపద కేంద్రంతో పాటు మండలంలోని అయ్యావారిపల్లెలోని అంగన్‌వాడీ కేంద్రాని ్న ఆకస్మికంగా తనిఖీచేసి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెత్త నుంచి సంపద కేంద్రాలను పంచాయతీలు సద్వినియోగం చేసుకుంటే పంచాయతీకి ఆదాయ వనరులు చేకూరే అవకాశాలు ఎక్కువగా ఉన్నా యని పంచాయతీ కార్యదర్శులు సంపద కేంద్రాలపై శ్రద్ద పెట్టాలని ఆదేశించారు. కార్య క్రమంలో ఈవోఆర్డీ శకుం తలమ్మ, సీడీపీఓ భారతి, జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల, సర్పంచిలుముని భాస్కర్, జయచంద్ర, గంగులమ్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత

కేవి.పల్లె, మే 6 ప్రభాతవార్తః

మండలంలోని గ్యారంపల్లె గురుకుల పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రెడ్డిబాషా తెలిపారు. ఆదర్శ పాఠశాలలో సౌమ్యశ్రీ 586 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈపాఠశాలలో 92 మందికా గాను 71 మంది ఉత్తీర్ణత సాధించారు. నూతన కాలువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముస్కాన్ 56 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శిగా నాగేంద్రబాబు

వాల్మీకిపురం, మే 6 ప్రభాతవార్తః



మండలంలోని మేజర్ పంచాయతీ చింతపర్తి కార్యదర్శిగా నాగేంద్రబాబు నియమితులైయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న పాండురంగయ్య మండలంలోని టి.సాకిరేవుపల్లె పంచాయతీకి బదిలీ కాగా ఆయన స్థానంలో నాగేంద్రబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం నాగేంద్రబాబు మాట్లాడుతూ అభివద్దికి తనవంతు కషి చేస్తానని తెలిపారు.

## అవినీతి, అక్రమాలలపై ప్రశ్నిస్తే కేసులా?

కడప వైద్యవిభాగం, మే 6, ప్రభాతవార్త:



వైసీపీ నాయకుల అవినీతి అక్రమాలపై ప్రశ్నించే తెదేపా నాయకులపైన అక్రమ కేసులు పెట్టి హింసించడం ప్రభుత్వానికి పాలనలో భాగమైనట్లుందని తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరాం అన్నారు. శనివారం ఎర్రముక్కపల్లె తెదేపా కేంద్ర కార్యాలయంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి జియావుద్దీన్, యాదవ సాధికారత సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టిబోయిన సుబ్బరాయుడు, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బుర్రి రెడ్డయ్య, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు రహిమాన్, తెలుగు యువత కడప నగర అధ్యక్షులు మేకల వెంకటేష్‌లతో కలిసి పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులివవెందుల నియోజకవర్గం చక్రాయ పేట మండలం సురభి గ్రామాల్లో ఆరు రోజుల క్రితం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్‌రెడ్డిని అరెస్టు చేసి నాలుగు రోజులు హింసించి వేధించి జైలుకు పంపడం చాలా దుర్మార్గమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మీద అధికారం అడ్డు పెట్టుకొని వైసీపీ నాయకులు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని దీని జిల్లా తెదేపా పూర్తిగా ఖండిస్తోందని తెలిపారు. వైసీపీ నాయకులు తెదేపా నాయకుల మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎవరూ భయపడే ప్రసక్తే లేదని హితవు పలికారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గంగాధర్, తెదేపా నేతలు రామకృష్ణ నాయుడు, రమేష్ బాబు, రేపల్లె సుబ్బరాయుడు, బక్కయ్య పాల్గొన్నారు.

## అన్నమయ్య జయంతి ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, మే 6, ప్రభాతవార్త:



రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం అన్నమయ్య 615 జయంతి ఉత్సవాల సందర్భంగా అన్నమయ్య సర్కిల్ నందు ఉన్న అన్నమయ్య విగ్రహానికి రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు మాజీ కార్పొరేటర్ సత్య బండి బాబు, అబ్దుల్ రాయల్ కరీముల్లా మాట్లాడుతూ తిరుమలేశుని తొలి భక్తులు అన్నమయ్య అని ఆయన పాడిన భక్తి పాటలు ఎప్పటికి మరువలేనివని ఆయనను కొనియాడారు.

## పలువురు టీడీపీలో చేరిక

కడప వైద్యవిభాగం, మే 6, ప్రభాతవార్త:



కడప నగరం కోఆపరేటీవ్ కాలనీలోని అమీర్‌బాబు నివాసంలో వనివారం టీడీపీ బీసీ నాయకులు కత్తి రవీంద్ర ఆధ్వర్యంలో సుమారు 20 మంది టీడీపీలో చేరారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి, న్యాయవాది లింగాల శివశంకర్‌రెడ్డి, కొండా సుబ్బయ్య, జనార్ధన్‌రెడ్డి, బండి జయశంకర్, బుర్ర రెడ్డయ్య యాదవ్, నాదెండ్ల దస్తగిరి, 22వ డివిజన్ శ్రీనివాసులు, మేకల వెంకటేష్ యాదవ్, రమేష్‌బాబు, కె.వెంకటరమణ, హరినాథ్‌రెడ్డి, వెంకట ప్రసా ద్, సుబ్బరాయుడు, సమీర్, భరత్, అనిల్, రాజశేఖర్, నిత్య, దేవేంద్ర, శేఖర్, ప్రసాద్, హరీష్, నాగార్జున, నాగరాజు, ఇమాంబి పాల్గొన్నారు.

## కలప వ్యాపారులు వేలంలో పాల్గొనాలి..

ప్రొద్దుటూరు క్రైం, మే 6, ప్రభాతవార్త:

కలప వ్యాపారులు ప్రొద్దుటూరు ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండు నందు గల 25 చెట్లను కొట్టుకొని తీసుకెల్లేందుకు వేలం వేయాలని నిర్ణయించడం జరిగిందని ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం వేయడం జరుగుతుందని ప్రొద్దుటూరు డిపో మేనేజర్ తెలిపారు. ఆసక్తి గల కలప వ్యాపారులు వేలంలో పాల్గొనాల్సి ందిగా కోరారు.

## టెన్త్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన బాలికలు

### ప్రభుత్వ హైస్కూల్లో 50.52 శాతం ఉత్తీర్ణత

రాజంపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త :



టి.మధుశాలిని, ఎస్.హాసిని (592 మార్కులు)

పదో తరగతి పరీక్ష పలితాల్లో రాజంపేట ప్రభుత్వ పాఠశాల బాలికలు రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు. తాళ్లపాకకు చెందిన టి.మధుశాలిని, రాజంపేట పట్టణానికి చెందిన ఎస్.హాసినిలు ఇద్దరు 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. అలాగే రాజు హైసూ ్కల్లోనే సాహిత్యలక్ష్మి (589), ఎస్.నిషి తసాయి (586), ఎస్. యశశ్విని (584),ఎం.హ లేఖ్య(583), కె.ధరణి, ఇ.కోమల్‌వర్మ (582), ఎస్. సాధిక్ (581)మార్కులు సాధించారు.

**ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు**

టెన్త్ ఫలితాల్లో ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు కూడా మార్కులు సాధించారు. రాజంపేట ప్రభుత్వ హైస్కూల్ బాలిక సౌజన్య 576 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల్లో టాపర్‌గా నిలిచారు. బోయనపల్లె జడ్‌పి హైస్కూల్ బాలిక ఎస్.గీతిక 564, తాళ్లపాక హైస్కూల్ బాలిక బి.జస్మిత 559 మార్కులు, మన్నూరు హైస్కూల్ బాలిక జి.గంగతేజ 554 మార్కులు, మందపల్లె జడ్‌పి హైస్కూల్ బాలిక బి.నాగసునీత 539 మార్కులు, రాజంపేట జడ్‌పి హైస్కూల్ బాలిక పి.నవ్య 528 మార్కులు, ఉర్దూ జడ్‌పి హైస్కూల్ బాలిక ఎస్.కరీమూన్ 510 మార్కులు, ఆకేపాటి జడ్‌పి హైస్కూల్ బాలిక 503 మార్కులు సాధించారు. మండలంలోని 12 ప్రభుత్వ హైస్కూళ్లల్లో 673 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా

## పది ఫలితాల్లో బాలికల హవా

చిట్వేలి, మే 6 ప్రభాతవార్త



శనివారం విడుదల అయిన పది ఫలితాల్లో చిట్వేలి మండల పరిధిలో అత్యధిక మార్కులతో బాలికలు ముందంజలో నిలిచారు 600 మార్కులకు గాను శ్రీసాయివికాస్ పాఠశాల నుంచి శ్రావ్య 589 మార్కులు, నాగవరం ఎస్‌వి విద్యానికేతన్ నుంచి మన్విత 589 మార్కులు సాధించారు. 583 మార్కులతో శ్రీసాయివికాస్ స్కూల్ నుంచి వెంకటకీర్తన, రవీంధ్రనాథ్‌రెడ్డి ద్వితీయ స్థానంలో నిలవగా 99శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల కరస్పాండెంట్ తిరుమల చిన్నరెడ్డయ్య ఆనందం వ్యక్తం చేశారు. అక్షర పాఠశాల నుంచి 580 మార్కులతో రోహిత్‌రెడ్డి, తృతీయ స్థానం 500కు పైగా 10 మంది విద్యార్థులు మార్కులు 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ రాయన మల్లికార్జునయుడు తెలియపరిచారు. చిట్వేలి ఉన్నత పాఠశాల నుంచి 575 మార్కులను ఆనందాల స్పందన పొందినట్లు 68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం కృష్ణమూర్తి తెలిపారు. శ్రీ పద్మావతి హైస్కూల్ నుంచి అజయ్‌కుమార్ 557 మార్కులు, వంద శాతం ఉత్తీర్ణత పొందినట్లు కరస్పాండెంట్ తెలిపారు.

# శ్రీవారికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, మే 06 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా మూరేపల్లి రఘురామయ్య, సతీమణి కనకదుర్గ, వెంకటసుబ్బారావు, ధర్మపత్ని ప్రసన్న లక్ష్మీ, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, సతీమణి అన్నపూర్ణమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# ప్యాక్‌హౌస్ నిధులు విడుదల చేయాలి



**వేంపల్లె, మే 6, ప్రభాతవార్త ః**

ఉద్యానశాఖ ప్యాక్‌హౌస్ నిధులు వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వేంపల్లె మండలంలోని చింతలమడుగుపల్లె పొలాల్లో ఉన్న ఉద్యాన శాఖ ప్యాక్‌హౌస్‌ను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. పండ్లతోటలకు ప్యాక్‌హౌస్‌లు చాలా ఉపయోగం అన్నారు. ఒక్కొక్క ప్యాక్‌హౌస్ నిర్మించేందుకు రూ.4లక్షలు ఖర్చు కాగా ఇందులో రూ.2లక్షలు రైతు వాటా కాగా, మరో రూ.2లక్షలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. కడప జిల్లాలో 2021-22 లో 70ప్యాక్‌హౌస్‌లు, 2022-23లో 120 ప్యాక్‌హౌస్‌లు మంజూరయ్యాయన్నారు. ఇందులో 83ప్యాక్‌హౌస్ నిర్మాణాలు పూర్తయి రెండేళ్ల గడిచినా ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.1.70కోట్లు విడుదల చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకటేష్, జానకిరామ్, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులపై సమీక్ష

**పులివెందుల, మే 6, ప్రభాతవార్త ః**



పులివెందులలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కమీషనరు, ఇతర అధికారులతో సమావేశం అయ్యారు. ఆయా వార్డులలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజి నిర్మాణ పనులు, తాగునీటి పైపులైను నిర్మాణ పనులు, ఇతర నిర్మాణ పనులపై పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలో విలీనమైన పల్లెల్లో రోడ్లు వేయుటకు రూ.60కోట్లకు చేపట్టబోయే పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసి పాడాకు పంపించారు. ప్రతి చోటా సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజి, పైపులైను పనులను ఏర్పాటు చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో ప్రతిరోజు నీటి సరఫరా జరగాలన్నారు. అక్రమ కుళాయి కనెక్షన్లను రెగ్యులర్ చేయించే కార్యక్రమంపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి అభివృద్ధి పని నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సిబ్బంది అదనంగా పనిచేయాలని తెలిపారు.

# 8, 9వ తేదీలలో గాలివీటమ్మ జాతర

**గాలివీడు, మే 6ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పవిత్ర కుషావతి వద్ద తీరాన వెలసిన శ్రీ గాలివిటి గంగమ్మ జాతర సోమ, మంగళవారాలలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం సిద్దలకుడు నైవేద్యంతో ప్రారంభమయ్యే జాతర రాత్రికి నిండు తిరుణాలలతో సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజనలు, కోలాటాలు, బాన సంచా పేలుళ్లతో ప్రజలకు కనువిందు చేస్తాయన్నారు. మొకు ్కబడులు కలిగిన భక్తులు చాందినీ బండ్లను అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేపిస్తారు. మంగళవారం తెల్లవారుజామున గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్దలతో వండిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. మంగళవారం కల్లిపాటు కార్యక్రమంతో జారత ముగుస్తుంది.

# శ్రీశ్రీశ్రీ కస్తూరమ్మ తిరుణాలల మహోత్సవం

**సుండుపల్లి, మే 6ప్రభాతవార్త:**



మండలంలోని పెద్దినేని కాల్వ గ్రామంలో సత్రం దగ్గర వెలిసిఉన్న శ్రీ కస్తూరమ్మ జాతర శనివారం నుండి ఆలయంలో పూజలతో మొదలయ్యాయని ఆలయ ధర్మకర్త దేవులపల్లి నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జల్లికిపోవుట, పుట్ట పూజించుట అమ్మవారికి అభిషేకం, రాత్రికి ఆసాది కథ, సోమవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం, రాత్రికి చాందినీ బండ్లు తిరుగట ఉంటాయన్నారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులుకావాలని కోరారు.

# 8 నుండి వేసవి శిక్షణ శిబిరం

**వేంపల్లె, మే 6, ప్రభాతవార్త ః**

వేంపల్లెలోని శాఖా గ్రంథాలయంలో ఈనెల 8వ తేదీ నుండి వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి వనజకుమారి తెలిపారు. చిత్రలేఖనం, కథలు చెప్పడం, చెస్, ఆటలు, ఇతరత్రా వాటిని నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# రేపు గ్రంథాలయంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

**చిన్నమండెం, మే 6ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం నుండి జూన్ 11వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి ఆంజనేయులురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుస్తకం పఠనం, కథలు చెప్పడం, పద్యపఠనం, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్ మొదలగు తరగతులు ఉచితంగా నిర్వహించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడునన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి టౌన్, మే 6ప్రభాతవార్త:**

రాయచోటి టీడీపీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శనివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యండపల్లి గ్రామం పెద్దరామిరెడ్డిగారిపల్లెలో మాజీ సింగిల్ విండో నెంబర్ చిన్నపరెడ్డి కుమారుడు గంగాధర్‌రెడ్డి ఇచ్చిన విందులో పాల్గొన్నారు. అలాగే గున్నికుంట్ల గ్రామం చెరువు తల్లి తిరుణాల సందర్బంగా రాజా ఏర్పాటు చేసిన విందులో పాల్గొని వారి ఆతిధ్యాన్ని స్వీకరించిన అనంతరం లక్కిరెడ్డిపల్లి మండల చీలేకంపల్లి రామిరెడ్డి మనవడు అభిరామ్‌రెడ్డి కేశఖండన కార్యక్రమంలో పాల్గొని అభిరామ్‌రెడ్డిని ఆశీర్వదించి అక్కడ నుంచి రాయచోటిలోని చిత్తూరు రోడ్డు హోండా షోరూం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ లైఫ్ గ్రూప్స్ ప్రారంభోత్సవంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. స్మార్ట్ లైఫ్ గ్రూప్స్‌వారు రాంప్రసాద్‌రెడ్డిని గజమాల, శాలువాతో

# జగనన్న కాలనిగా నామకరణం



**పుల్లంపేట, మే 6 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలంలో బావికాడపల్లె పంచాయతిలో పేరులేని ఎస్‌టికాలనికి జగనన్న ఎస్‌టి కాలనిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి కమిషన్ మెంబరు శంకర్‌నాయక్ శనివారం నామకరణం చేశారు. ఈ ఎస్‌టి కాలనికి ఇంతవరకు పేరు లేదు, హ్యాబిటేషన్ కూడా లేకపోవడంతో ఈ కాలనిని సందర్శించిన ఎస్‌టి కమిషన్ మెంబర్ శంకర్‌నాయక్ దీనికి నామకరణం చేయడం జరిగింది. ఈ సందర్బంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కాలనిలో మౌళిక వసతులు లేకపోవడంపై ఆయన అధికారులను ప్రశ్నించి మౌళిక వసతులు కల్పించాలని ఆదేశించారు. తాగునీటి బోరు లేకపోవడం, విద్యుత్తుదీపాలు లేకపోవడం, చివరకు ఇక్కడున్నవారికి ఆధార్‌కార్డు కాని, ఓటరు కార్డు కాని, రేషన్‌కార్డు కూడా లేకపోవడంతో ఆయన ఇవన్ని సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. చిన్నపిల్లలైతే బర్త్ సర్టిఫికెట్, పెద్దవారికైతే మరే ఇతర ఆధారాలున్న సర్టిఫికెట్లతో ఆధార్‌కార్డులు చేయించి ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. బోరు విషయంలో వెంటనే ఈరోజే బోరు వేయాలని కూడా ఆయన అధికారులను కోరడంతో అక్కడే మండల పరిషత్ అధ్యక్షులు ముద్దా వెంకటసుబ్బారెడ్డి మరుసటిరోజు వేయిస్తామని చెప్పడం జరిగింది. అనంతరం ఆయన అక్కడ పరిస్థితులను కళ్లారా చూసి కొంత బాధకు లోనయ్యారు. ఎస్‌టి కాలనిలో కొంతమంది మాత్రమే నివాసం ఉండడం మరికొందరు అక్కడక్కడ నివాసాలు ఉండడం విషయాన్ని ఆయన తెలుసుకుని అందరిని ఒకేచోటకు చేర్చి వారికి ఇంటిపట్టాలను మంజూరు చేసి పక్కాగృహాలను కూడా నిర్మించి ఇప్పించాలని ఆయన సంబంధిత అధికారులను కోరడం జరిగింది. సౌకర్యాలను కల్పించాలని కూడా చెప్పడం జరిగింది.

ఈ కాలనికి సంబంధించి ఇద్దరు చిన్నారులను పొట్టేళ్ల కాపరులుగా ఉన్న వారిని దానిని నుంచి విముక్తి కలి ంచారు. ఆ ఎస్‌టి కాలని పక్కనే ఉన్న గ్రామానికి చెందిన రైతు దగ్గర కొంత సొమ్ము తీసుకొని పొట్టేళ్ల కాపరులుగా నియమింపబడ్డారు. అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న శంకర్‌నాయక్ వారిని విముక్తిని చేశారు. అయితే ఈ విషయంలో ఆ చిన్నారులకు విముక్తి కల్పించారే తప్ప చట్ట ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు. కార్యక్రమంలో తహశీల్దారు కుమార్, ఎంపిడిఓ ప్రకాశం, గ్రామ సచివాలయ కార్యదర్శి గంగాధర్, ఇంకా మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు, వైఎస్ఆర్‌సిపికి చెందిన వారు పలువురు, ఎస్‌టి కాలని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టపల్లె వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

## - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**సంబేపల్లె, మే 6, ప్రభాతవార్త:**



సంబేపల్లె మండలం గుట్టపల్లె వీరాంజనేయస్వామికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం జరిగిన తిరునాళ్లలో ఆయన పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డిలకు సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి వారి చేత పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎగువనల్లగుట్టపల్లెలో వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్ర నాయుడు, తిరునాళ్ల సందర్బంగా కట్టిన చాందినీ బండిని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. ఆవుల మల్లికార్జునరెడ్డి, వీవీ ప్రతాప్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కాకులపల్లె రమణారెడ్డి, సర్పంచ్‌లు పాల వెంకట రమణ నాయుడు, యువరాజు నాయుడు, మాజీ సర్పంచ్ అమీర్, కోట ఆంజనేయులు నాయుడు, మల్లికార్జున నాయుడు, నారా సిద్దయ్య నాయుడు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరం

**చిట్వేలి, మే 6 ప్రభాతవార్త**




చిట్వేలి గ్రంధాలయశాఖ ఆధ్వర్యంలో మే 8వ తేది నుంచి జూన్ 11 వరకు వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నామని గ్రంధ పాలకులు శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ అంశాలపైన ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. ఇందులో పుస్తకపఠనం, కథలు చెప్పడం, చిత్రలేఖనం, పద్య పఠనం, ఇంగ్లీష్ మాట్లాడటంలో తర్ఫీదు ఇవ్వడం తదితర అంశాలపై ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. మండల పరిధిలోని పాఠశాల పిల్లలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. వేసవి సెలవులు దృష్ట్యా ఈ శిబిరం ఏర్పాటు పిల్లలందరికి బహుళ ప్రయోజనం చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం చేసిన బేపారి మహమ్మద్ ఖాన్

**రాయచోటి, మే 6ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణం 28వ వార్డు భట్టు వీధికి చెందిన అన్వర్‌బాషా కుమార్తె వివాహానికి అన్నమయ్య జిల్లా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. శనివారం బేపారి మహమ్మద్ ఖాన్ తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదల కష్టాలు తమకు తెలుసునని అందుకే కులమతాలకతీతంగా తాను అన్ని వేళలా పేద ప్రజలకు సహాయం చేయడనాఇకి తాను ముందు ఉంటానని బేపారి మహమ్మద్ ఖాన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అన్నా సలీం, బేపారి జేబీ ఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కొండపై అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం



**రాజంపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణం భువనగిరిపల్లె కొండపై లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం శనివారం అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ పురోహితులు రఘుస్వామి, కృష్ణస్వామిలు కళ్యాణ క్రతువును నిర్వహించారు. కళ్యాణోత్సవానికి మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య తనయులు ప్రదీప్, పవన్‌లు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను భువనగిరిపల్లె నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చారు. కళ్యాణవేదికపైకి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవరులను స్వాములు తీసుకువచ్చారు. అనంతరం వేదమంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాల మధ్య స్వామి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామికి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ సీనియర్ నేతలు బత్యాల చెంగల్‌రాయులు, చమర్తి జగన్‌మోహన్‌రాజు, జనసేన నేత అతికారి దినేష్‌లు పాల్గొన్నారు. వీరిని ఆలయ ధర్మకర్తలు లక్ష్మీనారాయణ, రమణ, నరసింహ్, హరి, సుబ్బరాయుడు తదితరులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

# మినరల్‌వాటర్ ప్రారంభించిన మేడా



**రాజంపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త**

మండలంలోని ముల క్కాయలపల్లె దళితవాడలో మినరల్‌వాటర్ ప్లాంటును శనివారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రారంభిం చారు. దళితులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతు న్నారని మన్నూరు రామలక్షుమ్మ కుటుంబం, స్థానిక ఎంపిటిసి వరదరాజు(బాబు) కోరిక మేరకు ఆర్ఓ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను సమకూర్చారు. ఈ ప్లాంట్‌ను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, భాస్కర్‌రాజు, సుబ్బారెడ్డి, రఘురామరాజు, కెవిఎం వర్మ, రామసుబ్రమణ్యంరాజు, నరసింహ రాజు, హరీష్, హస్తవరం ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బాణీలో రచనలు చేసిన కవి అన్నమయ్య

## ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్, మే 6 ప్రభాతవార్త**



స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో శనివారం 615వ అన్నమయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అన్నమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తరువాత అన్నమయ్య సాహితీ సేవను వివరిస్తూ తొలి తెలుగు వాగ్గేయకారుడైన అన్నమయ్య 32వేల సంకీర్తనలు రచించారు.12వేలు మాత్రమే లభ్యమవుతున్నాయి. అచ్చతెలుగు పదాలెన్నో ఒద్దిగకగా ప్రయోగించారు.రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ చాలా సంకీర్తనలకు స్వరం కూర్చి మనకందించారు.500సంవత్సరాల కిందటే కులాలకు అతీతంగా బ్రహ్మ మెక్కటే పరబ్రహ్మ మొక్కటే వంటి రచనలు చేసిన సాంఘికవాది అన్నమయ్య అని కొనియాడారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి కుమార్, రమేష్,వారాధి మధు తదితరులు పాల్గొన్నారు.

# 100కింటాళ్ళ జీలగలు మంజూరు

**ఒంటిమిట్ట మే 6ప్రభాతవార్త:**

మండలానికి 100 కింటాళ్ళ జీలగలు మంజురు ఆయినట్లు మండల వ్యవసాయాదికారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆలాగే40 కింటాళ్ళ జనుములు కూడా మంజురు ఆయినట్లు తెలిపారు.సబ్సీడీపోను జీలగలు కిలో 39.50 రూపాయలు,జనుములు కిలో 42 రూపాయలకు పంఫిణి చేస్తారన్నారు. కావలసిన రైతులు స్దానిక వ్వవసాయకార్యలయంను సంప్రదించాలాన్నరు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సిఎం కావాలి

## మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

**రాయచోటి, మే 6 ప్రభాతవార్త :**



రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్. రమేష్ కుమార్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. శనివారం రాయచోటి పట్టణం 24వ వార్డులో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చి ఇదేమి కర్మ అంటున్నారని అలాగే ఈ రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు 50 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి ఉండడానికి ఆఫీసు కానీ కూర్చోవడానికి కుర్చీ కానీ నిధులు గాని విధులు గాని లేకుండా తీవ్ర అన్యాయం ఈ ప్రభుత్వం చేసిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీల కోసం ఆదరణ ముందడుగు చేయూత వంటి పథకాలతో పాటు బీసీలకు స్టడీ సర్కిల్స్ బీసీలకు విదేశీ విద్యార్థులు మంజూరు చేస్తూ ఆదు కునేది అన్నారు. సామాన్య మానవుడు బ్రతకడం భారంగా మారిందని అలాగే టిడిపిలో ఇచ్చిన అనేక రకాల బిసి, ఎస్సీ కాపు ఎస్టి మైనార్టీలకు సబ్సిడీ లోన్లు రద్దు చేశారని నిత్యం పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు కూడా మూసివేశారని నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ప్రజలకు ఏం చేశారని రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు ఒక్క ఛాన్స్ అని చెప్పే అధికారంలోకి వచ్చి వచ్చి రాష్ట్రాన్ని దోసుకుంటున్నారని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అటకెక్కించారని అమరావతి రాజధాని గాలికి వదిలేసారని అన్నారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని నిరంతరం ప్రజల కోసం ప్రాకులాడే వ్యక్తిని అన్నారు ఆడపిల్లలకి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని చదువుకున్న యువకులు ఉద్యోగాలు రాక గంజాయి గుట్కా, మద్యానికి బానిసవుతున్నారని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, పట్టణ అధ్యక్షులు బో నమాల ఖాదర్ వలీ, రూరల్ అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, రాజం పేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వతన్ నిసార్, క్లస్టర్ ఇంచార్జ్ బండపల్లి సాయి ప్రతాప్, వీరభద్ర స్వామి, గుడి మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మి ప్రసాద్ బాబు రెడ్డి, గంగాధర్ శివారెడ్డి పాల్గొన్నారు.

# ఏపీఎండీసీ సీపీవోగా సుదర్శన్‌రెడ్డి

**ఓబులవారిపల్లె, మే 6, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న మంగంపేట ఏపీఎండీసీ ప్రాజెక్టులో విధులు చేపడుతున్న సీపీవో వెంకటరమణ అక్రమ ముగ్గురాయి తరలింపు వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటూ మధ్యప్రదేశ్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న సుదర్శన్‌రెడ్డిని మంగంపేటకు బదిలీ చేయడంతో శనివారం స్థానిక ఏపీఎండీసీ కార్యాలయంలో సీపీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈయన 2018-19, 20 సంవత్సరాలో ఇక్కడ విధులు చేపట్టి పరిపాలనా పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ అడ్మినిస్ట్రేటర్ పరంగా మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకోవడంతో తిరిగి ఇక్కడికే బదిలీ చేసినట్లు ఏపీఎండీసీ అధికారులు బదిలీ చేసినట్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎక్కడైతే శరీరంలో గాయం ఉందో ఆ గాయానికే మందు పూస్తే గాయం నయం అవుతుందన్న చందంగా జబ్బును పసిగట్టి తప్పు జరుగుతున్న జియాలజి శాఖలో పని చేస్తున్న అధికారులను, చిన్న ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి కొన్ని నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా విధులు పట్ల అంకిత భావంతో చురుగ్గా వ్యవహరించాలని ఉద్యోగులకు ఆయన సూచించారు.

# ఇసుక మాఫియాతోనే అన్నమయ్య ప్రాజెక్టుకు ప్రమాదం

## పోలీసులకు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు

**రాజంపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త**



అన్నమయ్య ప్రాజెక్టు 2021 నవంబరు 19న కొట్టుకుపోవడానికి అధికార వైకాపాపార్టీ నేతల ఇసుక మాఫియానే కారణమని బిజెపి నేతలు మన్నూరు ఎస్ఐ బత్సవత్సలంకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పార్టీ కమిటి పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడులు ఛార్జీషీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇసుకను తరలించే సమయంలో వరదనీరు పెద్దఎత్తున అన్నమయ్య ప్రాజెక్టు సామర్థ్యానికి మించి వస్తున్నా సుకను తోడే యంత్రాలను బయటకు తీసుకుచ్చే ప్రయత్నంలో ఆలస్యం చేసి సకాలంలో ప్రాజెక్టు గేట్లను ఎత్తనివ్వకుండా దుర్ఘటనకు కారకులయ్యారన్నారు. 33 మంది ప్రాణాలు పోయినందుకు వైకాపా నేతల ఇసుక మాఫీయానే కారణమని ఆరోపించారు. వారిపై క్రిమినల్ చర్య తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బండలాగుడు పోటీల్లో కల్లూరు వారికి ప్రధమ బహుమతి

**మైదుకూరు, మే 6 ప్రభాతవార్త**



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని పాతపాలెం శ్రీ వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వృషభ రాజులచే బండలాగుడు పోటీలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఇందులో మొత్తం ఐదు జతలు పాల్గొన్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 3024 అడుగులు లాగిన పేరుమల్ల శివ కృష్ణ యాదవ్ కల్లూరు వారికి, రెండవ బహుమతి 2300 అడుగులు లాగిన పుత్తా నాగసుబ్బారెడ్డి జంగంపల్లెకు వారికి, మూడవ బహుమతి ఎం. రామసుబ్బారెడ్డి వేముల 2204 అడుగులు లాగిన వృషభ రాజములకు ఇవ్వడం జరిగిందన్నారు.

# నేత్రానందం...సీతారాముల కళ్యాణం



**చిట్వేలి, మే 6 ప్రభాతవార్త**

చిట్వేలి మండల పరిధిలో ని రాజుకుంట గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం గ్రామ ప్రజలు శనివారం నేత్రానందం గా నిర్వహించారు. ఆలయ ప్రాధాన్యాన్ని వివిధ రకాల పూలతో, మామిడి తోరణాల తో, అరటి పిలకలతో దేదీప్యమానంగా అలంకరించారు. గ్రామ పురోహితులు సుబ్బుశర్మ, వేదమంత్రోచ్చరణలతో కళ్యాణంలోని వివిధ ఘట్టంలను భక్తులకు వివరిస్తూ కమణీయ రమణీయంగా కళ్యాణవేడుకను నిర్వహించారు. భక్తులు కాయ కర్పూరం, కానుకలు స్వామివారికి సమర్పించారు. మధ్యాహ్నం షడ్రుచులతో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువత, మహిళలు, పిల్లలు పెద్దఎ త్తున పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ సమైక్యతత కమణీయంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం అభినందణీయమని పలువురు అన్నారు.

# ఘనంగా తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి

## తాళ్లపాక అన్నమాచార్యుల చిత్రటానికి నివాళులర్పించిన కలెక్టర్



**రాయచోటి, మే 6 ప్రభాతవార్త :**

పదకవితా పితామహుడు, తొలి తెలుగు వాగ్గేయ కారుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. శనివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లో జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల చిత్రపటానికి కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ పద కవితా పితామహుడిగా ప్రసిద్ధి చెందిన అన్నమయ్య తొలి తెలుగు వాగ్గేయకారుడని అన్నారు. తన జీవితాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి కైంకర్యానికి అంకితం చేసిన ధన్యజీవని అన్నారు. అనేక సాంప్రదాయాల్లో రచనలు చేసిన తర్వాత పదకర్తలకు మార్గదర్శకుడు అయ్యారన్నారు. మనుషులంతా సమానమేనని అన్నమయ్య తన కీర్తనల ద్వారా తెలిపారన్నారు. అన్నమయ్య రచించిన 32,000 కీర్తనలలో కేవలం ఆధ్యాత్మిక భావాలే కాకుండా కులభేదాల నిరశన, సామాజిక స్పృహ, మానవీయ విలువలు ఎన్నో ఉన్నాయన్నారు. అన్నమయ్య వాడింది ప్రజల భాష అని కొనియాడారు. ఆ సాహిత్యంలో ఉన్న ఎన్నో జానపద బాణీలు, దేశ్య పదాలు, పలుకుబడులు, సామెతలు, జాతీయాలు అన్నమయ్య కవితాసౌందార్యానికి, స్వచ్ఛమైన భావసంపదకు దృష్టాంతాలన్నారు. అంతటి మహనీయుని జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.